08ATP27_08ATP27.qxd 20-09-2025 PM 11:15 Page 1



## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు

**-షాలువాకప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు**



జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను సన్మానించి పుష్పగుచ్ఛం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కలిసారు. కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు కలెక్టర్‌కు శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చూడాలని, జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేకేసీ అధ్యక్షులు హాణిగి అబ్బాస్ రహిమాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి శంకర్‌యాదవ్, సీనియర్ నాయకులు కాపు గాజుల వాసు, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ షేక్ మహమ్మద్ యూసఫ్, నాయకులు హాణిగి శర్మస్ వలి, రుద్రంపేట మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో అట్టహాసంగా స్నాతకోత్సవం

**-శిక్షణ పూర్తీ చేసిన అభ్యర్థులకు పతకాలు, ధ్రువపత్రాలు అందజేత**



విద్యార్థికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో (ఐటీఐ) శనివారం 2025 విద్యా సంవత్సరం స్నాతకోత్సవ అట్టహాసంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డిజెబి.రవీంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ ముఖ్య అతిథిగానూ, హోండా షోరూమ్ మేనేజర్ మోహన్‌రెడ్డి విశిష్ట అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీఐలో వివిధ ట్రేడ్లలో మోదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన శిక్షణార్థులకు ముఖ్య, విశిష్ట అతిథుల చేతుల మీదుగా పతకాలు, ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ సిబ్బంది మోహబూబీ, దుర్గాప్రసాద్, తిరుపతయ్య, రవికుమార్, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, రామాంజినేయులు, చంద్రశేఖర, శ్రీరేఖ తదితరులు పాల్గొన్నారు.



స్నాతకోత్సవంలో పతకాలు, ధ్రువపత్రాలు పొందిన విద్యార్థులతో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ డిజెబి.రవీంద్రకుమార్, ముఖ్య అతిధులు

## చలో విజయవాడ ను జయప్రదం చేయండి

**సోమందేపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని తొంగోడు గ్రామపంచాయతీ పరిధిలో చిన్న బాబాయ్ పల్లి తుంగోడు కూకట్ మానేపల్లి గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పర్యటించే సర్వే నంబర్ 28 లో సాగులో ఉన్న లబ్ధిదారులతో మాట్లాడుతూ బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న చలో విజయవాడ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సాగుదారులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు , పరిశ్రమలు అభివృద్ధి పేరుతో బలవంతపు భూసేకరణ చేస్తోంది. భూమినే నమ్మకం జీవిస్తున్న సాగుదారులు పేదలు దళిత గిరిజనులు బలహీన వర్గాల వారు తీవ్రంగా భూ సేకరణలో న్యాయబద్ధంగా నష్టపరిహారం పునరావాసం అందక నష్టపోవడమే కాకుండా వలసలు తప్పడం లేదు. అదేవిధంగా తుంగోడు చిన్న బాబయ్య పల్లి కావేటి నాగేపల్లి కూకట్ మానేపల్లి తదితర గ్రామాల్లో సర్వే నంబర్ 28 నందు దాదాపు నాలుగు దశాబ్దాలుగా పేదలు సాగులో ఉన్నారు పట్టాలో పాస్బుక్కులు ఇవ్వాలని అనేకమార్లు మండల తహసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ వారికి దరఖాస్తులు చేసుకొని నిరసన చేసిన న్యాయం జరగడం లేదు అందుకనే గత్యంతరం లేక ఈనెల 24వ తేదీన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సాగుదారులకు హక్కులు కల్పించాలని భూ పరిపాలన రాష్ట్ర కమిషనర్ వారికి వ్యక్తిగత దరఖాస్తులతో చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాగుదారులు సురేష్, రత్నమ్మ, రామాంజనేయులు, అంజినప్ప, బాబు, భావన్న, రంగప్ప, చిన్నాఓబులేషప్ప, కిష్టప్ప, సన్నాయప్ప, గంగమ్మ, అశ్వర్థమ్మ, సుధాకర్, రాములమ్మ, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కరపుత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## పుడా పార్కు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుడా పార్క్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద నిర్మిస్తున్న పుడా పార్క్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ పరిశీలించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి ఉత్సవాల నాటికి ఈ అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ కు ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో ఉన్న ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాల్లో నివాసం ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కమిషనర్ ను ఆదేశించారు. వర్షాలు బాగా కురుస్తున్నాయని దీనివల్ల పట్టణంలో దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వాటి నిర్మూలనకు తగిన జాగ్రత్తలు మున్సిపల్ శాఖ అధికారులు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అధిక వర్షాలతో నిండి మరువ పారుతున్న ఎనుములపల్లి చెరువు మరువ వద్ద ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు గంగ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల నిరసన



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యా లయం ముందు మండలంలో విధు లు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల అధ్యక్షుడు ఎన్ ఈరన్న, ఉపాధ్యక్షుడు దారమాదప్ప, ఎన్ రామచంద్ర, కరియప్ప లక్ష్మన్న,రమేష్, రాజప్ప భూతరాజు విజయమ్మ సిద్దేశ్వర రాజకుమార్ మహాలింగప్ప హనుమంతరాయ తదితరులు మాట్లాడుతూ మండలంలో అరకొర వేతనాలతో గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా సేవ చేస్తున్నామని గత ప్రభుత్వంలో కూడా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలను తీసుకెళ్లిన ఇంతవరకు తమ సమస్యలు పరిష్కారం కాలేదని వారు తెలియజేశారు. పేస్కేలములు కనీస వేతనం నామినీలను వీఆర్ఏలుగా నియమకం తదితర సమస్యలపై అనేకసార్లు విన్నవించామని వారు తెలిపారు. ప్రస్తుతం కూటమి పర్వతం తమ న్యాయమైన సమస్యలను తీర్చాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోని సర్వే డిప్యూటీ తహసిల్దార్ కు వినతిని అందజేశారు.

## రణభేరి విజయవంతం చేయండి

**బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు**

**హిందూపురం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో దళితులపై దాడులను నిరసిస్తూ ఈనెల 24 న విజయవాడలో తలపెట్టిన దళితుల రణభేరి కార్యక్రమం విజయవంతం చేయాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి ప్రతి గ్రామం నుండి బిఎస్పి నాయకులు కార్యకర్తలు తరలిరావాలని కోరారు. రాష్ట్రంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్న నేపథ్యంలో బడుగు బలహీన వర్గాలకు అండగా బీఎస్పీ ఉంటుందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన దళితుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయనీ దాడులకు, దౌర్జన్యాలకు నిరసనగా ఏర్పాటు చేసిన దళితుల రణభేరి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## నూతన జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎమ్మెల్యేలు



జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

**పుట్టపర్తి (కలెక్టరేట్), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ గా బదిలీపై వచ్చిన ఎ.శ్యాం ప్రసాద్ ను పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజులు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారు వేరువేరుగా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను కలుసుకొని పుష్పగుచ్చాలు , భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటాలను అందించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల పరిస్థితులు జరగాల్సిన అభివృద్ధి పనులపై కలెక్టర్ తో కొద్దిసేపు చర్చించారు. నూతన కలెక్టర్ జిల్లా ప్రజల కు అభివృద్ధి , సంక్షేమ ఫలాలు సమాంతరంగా అందించి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు ఆకాంక్షించారు.

## శంకర్ నేత్రాలయ ఉచిత కంటి చికిత్స శిబిరానికి విశేష స్పంద



కంటి చికిత్సలకు విశేషంగా వచ్చిన ప్రజలు

**శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



నిర్వాహకులను సన్మానిస్తున్న శంకర్ నేత్రాలయ సిబ్బంది

పుట్టపర్తిలోని శ్రీ సాయి ఆర్కేడ్ భవనంలో శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరానికి గ్రామీణ ప్రాంత ప్రజలు అనూహ్యంగా స్పందించారు. దాదాపు పది రోజుల పాటు కొనసాగిన ఈ శిబిరాన్ని అరవింద కృష్ణస్వామి (సీఈవో మెడిలిటిక్స్ ఎల్.ఎల్.సి, యుఎస్ఏ), మొర్రెడ్డిగారి రేఖ, మొర్రెడ్డిగారి ఆదిశేషారెడ్డి సహకారంతో శంకర్ నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ సహకారంతో నిర్వహించినట్లు నిర్వాహకులు నరేందర్ రెడ్డి తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు, నిరుపేదలకు ఉచిత కంటి చికిత్స అందించడం సంతోషకరమని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో చేపడతాం అన్నారు.మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తిలో ఈ శిబిరం జరగడం అదృష్టకరంగా భావించి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున రోగులు హాజరయ్యారు అన్నారు.ఈ శిబిరంలో 691 మందికి స్క్రీనింగ్ నిర్వహించగా, 124 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. వీరిలో 89 మందికి స్థానిక మొబైల్ హాస్పిటల్‌లో శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి. మరింత వైద్య సహాయం అవసరమైన 147 మందిని చెన్నైలోని శంకర్ నేత్రాలయకు తరలించి, అన్ని సౌకర్యాలు కల్పించి, ఉచితంగా చికిత్స చేసి తిరిగి ఇంటికి పంపిస్తారు అని నిర్వాహకులు తెలిపారు.స్థానిక శంకర్ నేత్రాలయ మొబైల్ హాస్పిటల్ ద్వారా అవసరమైతే భవిష్యత్తులో కూడా ఉచిత చికిత్సలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు.చికిత్సలు అందించిన వైద్య సిబ్బందిని నిర్వాహకులు సత్యసాయి చిత్రపటంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ప్రభాకర్ రెడ్డి, బిల్డర్ అహ్మద్, మాజీ ఎంపీపీ బయన్న, రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, సిమెంట్ ఆదినారాయణ, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవులు వచ్చేశాయ్

**గుమ్మఘట్ట సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి అక్టోబర్ 02 లో తేది వరకు మంజూరు కాగా విద్యార్థులు విద్యార్థినులకు మండలం లోని ప్రభుత్వ ప్రైవేటు స్కూల్లో సెలవులు ఇచ్చారు ఈ సందర్భంగా విద్యార్థినులతో కెజిబివి ప్రిన్సిపాల్ షబానా బేగం మాట్లాడుతూ... దసరా సెలవుల్లో విద్యార్థినులకు సెలవులలో క్రమశిక్షణ తోనే ఉండాలని కుటుంబ సభ్యులతో సమయం గడిపేందుకు మంచి అవకాశం దొరికింది ఇచ్చిన హోంవర్క్ చేసుకుని భోజనం మరియు నిద్ర సమయపాలన పాటించి ఆరోగ్యం గా ఉండాలని ఆపార్ కు ఆదార్ అనుసంధానం లేకుండా ఉన్నటువంటి విద్యార్థులు కు ఆధార్ కార్డు నవీకరణ కొరకు సంబంధించిన స్కూల్ సర్టిఫికేట్లు కూడా అందించడం జరిగింది మరల స్కూల్ తెరిచే లోపల ఆధార్ అనుసంధానం లో మార్పులు చేర్పులు సరి చేసుకుని సిద్ధం చేసుకొని స్కూల్ రికార్డుల్లో నమోదు చేయబడిన రీతిగానే ఆధార్ కార్డులులో పేర్లు నవీకరణ చేసుకొని రావాలన్నారు సెలవులు ఎక్కువ బయట తిరగకుండా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో కలిసి ఎక్కువగా గడపాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షబానా బేగం టీచర్లు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిలు తో సమావేశమైన ప్రిన్సిపాల్ షబానా బేగం

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న ఎంపిడిఓ, తహశీల్దారు



మొక్కలు నాటుతున్న దృశ్యం

**గుడిబండ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కేశవరెడ్డి, తహశీల్దారు శ్రీధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పర్యావరణ పరిరక్షణ ను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి విరివిగా చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.అలాగే గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలుష్యం లేని పర్యావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప,తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో డైరెక్టర్ ప్రకాష్, పరిపాలన అధికారి గంగాధర్,భూ రీసర్వే డిప్యూటీ తహశీల్దారు రామ్ భూపాల్ రెడ్డి, ఇంజినీర్ సాయికుమార్,ఎపిఓ జగదీష్, లాయర్ శివకుమార్, ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప, పిఈటి అజహరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పిని కలిసిన ఏ ఎం సి చైర్మన్ పూల శివప్రసాద్



ఎస్పీ కి పూల బొకే అందజేసి సత్కరిస్తున్న పూల శివప్రసాద్, చిలక మధుసూదన్ రెడ్డి దృశ్యం

**కొత్తచెరువు సెప్టెంబర్ 20 ప్రభాత వార్త.**

శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఎస్పీ సతీష్ కుమార్ నీ శనివారం ఎస్పీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ మరియు జనసేన నాయకులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే అందజేసి దుశ్యాలతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలకి. శాంతి భద్రతల విషయంలో గట్టి బందోబస్తు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు అలాగే పుట్టపర్తి కేంద్రంలో బెట్టింగ్ ,గంజాయి, మట్కా, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా వాటి ఇష్టమైన చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, పూల వెంకటేష్ ముత్యాలు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కు విరివిగా మొక్కలు నాటాలి ..





మొక్కలు నాటుతున్న అధికారులు

**గుమ్మఘట్ట సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుమ్మఘట్ట ఆవరణంలో డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు ఎంపిడిఓ కొండన్న డిప్యూటీ తహశీల్దార్ విజయలక్ష్మి ఏపిఓ సూరేష్ తో పాటు పలువురు సుమారు ఈ కార్యక్రమంలో పది వేల మొక్కలు నాటి పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రధానంగా పచ్చదనం తో ప్రకృతి శోభ ప్రతిబింబిస్తుందన్నారు. వాతావరణం సమతుల్యతను పరిరక్షించడం కోసం విరివిగా మొక్కలు నాటాలన్నారు. పచ్చదనం తోనే ప్రకృతి వికసిస్తుందని తద్వారా విరివిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా జీవించడానికి దోహదం కలుగుతుందన్నారు. సమస్త జీవరాశులు ప్రకృతి పై ఆధారపడి జీవిస్తున్నాయని అందువల్ల పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యతగా స్వీకరించాలని హితవుపలికారు. ఇందుకోసం విరివిగా మొక్కలు నాటి ప్రకృతి రక్షణకు పాటుపడదాం అంటూ పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమం లో డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు ఎంపిడిఓ కొండన్న డిప్యూటీ తహశీల్దార్ విజయలక్ష్మి ఏపిఓ సూరేష్ ఏపియం నారాయణ స్వామి మండల కన్వీనర్ గిరి మల్లప్ప సర్పంచ్ కేకే విజయలక్ష్మి డాక్టర్ రాం కిషోర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**డి.హిరెహాళ్ సెప్టెంబరు 20 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయదుర్గం మార్కెట్ యాడ్ చైర్మన్ ఉండాల వానవంత రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డి. హిరెహాళ్ మండలం మల్లికేతి గ్రామంలో ఆయన ఎంపీడీవో దాస్ నాయక్, ఉపాధ్యాయులు, తెదేపా శ్రేణులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర హరితాంధ్ర లో భాగంగా మొక్కలు నాటారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించి భావితరాలకు పర్యావరణం తోనే మానవ మనుగడని తెలియ పరచాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వన మహోత్సవం ఉద్భవించాలని మహోద్యమంల విరివిగా మొక్కలు నాటి హరితాంధ్ర పర్యావరణానికి బాటలు వేయలని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర హరితంధ్ర లో భాగంగా మళ్ళీ చేతిలో ఐదు వేల మొక్కలు నాటామని, మండల మొత్తం 8000 నా మొక్కలు నాటడం జరిగిందని ఆయన తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించి మహా వృక్షాలుగా మార్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని పర్యావరణంతోనే మనుగడ సాధ్యమన్నది ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ సంజీవ్ కుమార్, ఈసీ రామకృష్ణ, క్షేత్ర సహాయకుడు తిప్పేస్వామి, తెదేపా శ్రేణులు మరిస్వామి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న మాజీ ఎంపీపీ ఎన్ పుష్పావతి

## జబ్బల శ్రీనివాస్ మంత్రిపై ఏంటి నీ వ్యాఖ్యలు

**-జబ్బల శ్రీనివాస్ మంత్రి సవితమ్మను విమర్శించే స్థాయి కాదు -గోరంట్ల మండల కురుబ సంఘం నాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

**గోరంట్ల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

అక్టోబర్ 5వ తేదీన తిరుపతి పట్టణంలో కురువల ఆరాధ్య ఆధ్యాత్మిక గురువు శ్రీమహాభక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి కురుబ సవితమ్మ అధ్యర్యంలో జరగబోవు కార్యక్రమాన్ని ఒక రాజకీయ తాబేదారు అయిన జబ్బల శ్రీనివాసులు అతని దుష్ట చతుష్టయమైన నలుగురు అనుచరులతో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో సవితమ్మతో జరగబోయే కనకదాస విగ్రహ విష్కరణ కార్యక్రమాన్ని బహిష్కరించాల ని అనడం విడ్డూరంగా వుందని కురుబ సంఘం నాయకులు మీడియా సమావేశంలో ఖండించారు. ఈ విషయంపై పార్టీలకతీతంగా గోరంట్ల మండల కురువ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల కురుబ సంఘం కార్యదర్శి దేవానంద నివాసంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈమీడియాసమావేశంలో కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ కురుబలు పిలిస్తే పలికే కురుబల ఆడబిడ్డ, రాష్ట్ర మంత్రి సవితమ్మ దాతృత్వం, సేవాభావం, దయా గుణము, ప్రజల యొక్క అభివృద్ధి తన ప్రథమ అజెండాగా, కర్తవ్యంగా భావిస్తూ ముందుకు సాగుతూ, ప్రజలతో మమేకమై ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి రాష్ట్ర మంత్రి సవితమ్మ గురించి రాష్ట్ర ప్రజలకు కురువ సోదరులకు బాగా తెలుసునని, పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో కనకదాస విగ్రహం ఏర్పాటుపై చొరవ తీసుకొని ముందుకు సాగుతున్న వేళ కురుబ కులస్తులందరూ గర్వపడేలా ఒక మహిళగా కురుబల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ, కురుబల ఏ కార్యక్రమానికైనా పిలుపుఅందగానే కార్యక్రమాలు హాజరై తనకు తోచిన రీతిలో వారికి ఆర్థిక సహాయాలు చేస్తూ, ఎక్కడి ప్రాంతం వారైనా కనకదాసు విగ్రహం ఏర్పాటుకు అడిగిన తక్షణమే తానే విగ్రహం ఇస్తానని, లేదా ఇతరేతర ఎంత ఖర్చు అయినా వెనుకాడనని కురుబల మహిళ ఉందంటే అది కురుబల ఆడబిడ్డ సవితమ్మే అని, అంతేగాక కురువులకు ఎవరికి ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అయినా వారిఇంటి తలుపుతట్టి మీకు నేనున్నానంటూ మనోధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగిపోతూ రాష్ట్రంలోనే కురుబల ఆడబిడ్డగా గుర్తింపు పొందిన సవితమ్మ గురించి మీకు ఏమి తెలుసని, ఇలాంటి అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నావని, గతంలో కూడా రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేసినప్పుడు కనపడని సవితమ్మ సవితా చౌదరిగా నీకు ఇప్పుడు కనపడిందా....? పెనురొండ అసెంబ్లీ నియోజకవర్గంలో కురుబసామాజిక వర్గం అత్యధికంగా ఉండటంచే అదేసామాజిక వర్గానికిచెందిన సవితమ్మను గుర్తించి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని, ఈ నేపథ్యంలోనే ప్రత్యర్థిపై అధిక మెజార్టీతో గెలిచిన వెంటనే క్యాబినెట్లో మంత్రిగా అదియును బిసి వెల్ఫేర్ మినిస్టర్‌గా అవకాశం కల్పించారని, అందుకే ఆమె బిసిలు అంటే అంత అభిమానమన్నారు. మెగా డిఎస్సి, సివిల్ సర్వీసెస్ వంటి పోటీ పరీక్షలకు నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతకు ఉచిత శిక్షణ అందించడంలో బిసి సంక్షేమ శాఖ చేసిన కృషికి గుర్తింపుగా దేశ రాజధానిలో స్కోచ్ అవార్డును బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అందుకున్నారన్నారు. రాష్ట్రంలో ఏ మహిళకైనా అన్యాయం జరిగితే, వెంటనే అక్కడ ప్రత్యక్షమై వారి పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకూ భీష్మించి కూర్చున్న మహిళ ఎవరైనా ఉన్నారంటే సవితమ్మ మాత్రమే అని గుర్తు పెట్టుకో శ్రీనివాస్ అన్నారు. జబ్బల శ్రీనివాస్ నీవు కురువ కులస్తుల కోసం ఏదైనా చేశావా, చేసి ఉంటే ఇది నేను చేశానని ఒక్కటి చెప్పు చాలు చూద్దాం, ఎవరైనా సరే కుల అభివృద్ధికి పాటుపడితే అందరూ హర్షిస్తారని, కురువ కులస్తులు నీకు మద్దతిస్తారు అంతేగాని నీలాంటి వాడి సర్టిఫికెట్ సవితమ్మ లాంటి గొప్ప వ్యక్తురాలుకు అవసరం లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కురుబ సంఘం గౌరవాధ్యక్షులు వెంకటేశులు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి దేవానంద, గుమ్మయ్యగారిపల్లి నాగరాజు, మనం రిపోర్టర్, సంఘం ప్రచార కార్యదర్శి కిష్టప్ప, సురేష్‌కుమార్, నారాయణస్వామి, సురేష్, నాగరాజు, అంగడి సురేష్, శ్రీనివాసులు, గంగాధర్, మోహన, తదితర పూర్వ సంఘం నాయకులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 21-09-2025 AM 12:34 Page 1



## 25న గుంటూరులో జరిగే రణభేరిని జయప్రదం చేయండి


పోస్టర్ల విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

రామగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 25న జరిగే రణభేరి బహుజరంగ సభను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టి పి.జయచంద్రారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మండలంలోని కుంటిమద్ది పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి యుటిఎఫ్‌రణభేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. 12వ పిఆర్‌సి అమలు, బకాయి పడ్డ డిఎల గురించి, ఉమ్మడి రూల్స్ గురించి, పాఠశాలలో బోధనేతర తదితర వాటిపై ఈ రణభేరి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బాలగొండ్ల శివయ్య, నాయకులు గోపాల్‌రెడ్డి, గడ్డం రామ్మోహన్, మల్లేష్, శివారెడ్డి, పరిమిళ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై ర్యాలీ

రామగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, టిడిపి నాయకులు

మండల కేంద్రమైన రామగిరి ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై శనివారం ర్యాలీ నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ కింద విద్యార్థిని విద్యార్థులకు పరిశుభ్రత పరిరక్షణ గురించి తెలియజేశారు. అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఆర్ఐ పురుషోత్తం, సెక్రెటరీ ఇబ్రహీం, టిడిపి నాయకులు విశ్వనాథ్, పూజారి చిన్న అక్కులప్ప, కాంత్రి, మారెన్న, తిరుపతయ్య, వడ్డి నాగరాజు పాల్గొన్నారు.

## పల్లె చొరవతో ఎరువుల కొరత లేదు సింగంశెట్టి

బుక్కపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త


రైతులకు ఎరువులను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో ఎరువుల కొరత లేదని బుక్కపట్నం సహకార సంఘం అధ్యక్షులు సింగంశెట్టి చెన్న కృష్ణ పేర్కొన్నారు. శనివారం రైతులకు యూరియా, డిఏపి, నానో యూరియాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ మలిరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి గంగాధర్, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు దేవిశెట్టి సంజీవ రాయుడు, డీలర్ల సంఘం అధ్యక్షుడు హరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎటువంటి కొరత లేకుండా ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జాతీయ నాయకులతో మాట్లాడి రాష్ట్రంలో ఏ రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్రానికి ఎరువులను తీసుకురావడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. అలాగే పుట్టపర్తినియోజకవర్గ ఎమ్మెల్యే పల్లెసింధూరారెడ్డి, మాజీమంత్రి పల్లెరఘునాథ్‌రెడ్డిలు ఉన్నంతవరకు ప్రజలకు ఎలాంటికష్టాలురావని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, నాయకులు,కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### సేవ్ ఆర్డిటి నిరసన కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ


ఆర్డీవో కు వినతి పత్రం ఇస్తున్న బహుజన చైతన్య వేదిక సభ్యులు

పెనుకొండ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

జిల్లాలోని మంత్రులు,ఎమ్మెల్యేలు ఎంపీలు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ విషయము తీసుకెళ్లి అసెంబ్లీలో తీర్మానం చేయాలని బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో సేవ్ ఆర్ డి టినిరసన ర్యాలీ నిర్వహించి అందులో ఆయన మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి ఎఫ్ సి ఆర్ ఎ ను రెన్యువల్ చేయించాలన్నారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం ఆర్డిటి సంస్థ ఎనలేని సేవలు అందించిందని అందులో ముఖ్యంగా, మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన,విద్య, వైద్యం, వ్యవసాయం,ఆర్టికల్చర్,వంటి అనేక రంగాలలో పేదలను చైతన్య పరచడంతో పాటు ఆర్థిక సహాయం అందించి ఆదుకొందని, కరోనా వంటి కష్ట సమయాలలో అనేకమంది ప్రాణాలను కాపాడారన్నారు.ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రామాలలో తిరగలేని పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. భారీ నిరసన ర్యాలీ శనివారం పట్టణంలో సేవ్ ఆర్డిటి నిరసనర్యాలీ పెద్దఎత్తున నిర్వహించారు.తదనంతరం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ ఆనంద్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవి, గౌరవ సలహాదారులు బాబుప్రసాద్, బీసీగానిపల్లి రామాంజప్ప, ఆంధ్రూస్, దాసగానపల్లి కుల్లాయప్ప, సోమందేపల్లి నాగరాజు,హిందూపురం నాగార్జున, ఆనంద్, ఎమ్మార్పీఎస్ రామాంజనేయులు, ఎమ్ఎన్‌మూర్తి, బిసివికోశాధికారి రామాంజనేయులు, చల్లపల్లి ఈశ్వర్, మడకశిర ఎమ్మార్ హనుమంతు, కౌన్సిలర్లు తయుబ్,సద్దాం,శేషాద్రి,మునిమడుగు నరసింహులు, కోనాపురంకొల్లప్ప, మూర్తి,మారుతి,రాందాస్, తులసి,లక్ష్మీ నాయక్,గంగమ్మ, శెట్టిపల్లి సరస్వతి, అభిమానులు,ఆర్డిటి లబ్ధిదారులు పేద ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీబంగారమ్మ దేవాలయానికి రూ.50 వేలు విరాళం

గుంతకల్లు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


విరాళం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని బెంచి కొట్టాల 33వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీబంగారమ్మ దేవాలయానికి టిడిపి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి శనివారం 50 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఆలయ అభివృద్ధి కోసం అడిగిన వెంటనే స్పందించి విరాళమందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ కు విరివిగా మొక్కలు నాటాలి ..

### జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల


వనమహోత్సవం లో భాగంగా మొక్కలు నాటుతున్న పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసప

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ కు విరివిగా మొక్కలు నాటాలని జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు..శనివారం మండల న్యాయ సేవాధికారసంస్థ (ఏంఎల్ ఎస్ సి) ఆధ్వర్యం లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో వనమోహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ మొక్కలు నాటి పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానంగా పచ్చదనంతో ప్రకృతిశోభ ప్రతిబింబిస్తుందన్నారు. వాతావరణం సమతుల్యతను పరిరక్షించడం కోసం విరివిగా మొక్కలు నాటాలన్నారు. పచ్చదనం తోనే ప్రకృతి వికసిస్తుందని తద్వారా విరివిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా జీవించడానికి దోహదం కలుగుతుందన్నారు. సమస్త జీవరాశులు ప్రకృతి పై ఆధారపడి జీవిస్తున్నాయని అందువల్ల పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యతగా స్వీకరించాలని హితవుపలికారు. ఇందుకోసం విరివిగా మొక్కలు నాటి ప్రకృతి రక్షణకు పాటుపడదాం అంటూ పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమం లో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి. పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి. న్యాయవాదులు అతావుర్ రహమాన్,లెక్కల యదుభూషణ్,ఇందిర, కోర్టు సూపరింటెండెంట్ బాలాజీ నాయక్, క్రిమినల్ క్లర్క్ మంజునాథ్, సివిల్ క్లర్క్ జ్యోతిబాయి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘంలో రైతులకు యూరియా పంపిణీ

అమరాపురం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

అమరావురం మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుల గణేష్ ,మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి , టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, డైరెక్టర్ లు దాదాపీర్,జనసేన నాయకుడు డాక్టర్.ధనుంజయ, మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, తదితరుల సమక్షంలో యూరియా పంపిణీ చేశారు. ఒక రైతుకు ఒక బస్తా మాత్రమే పంపిణీ చేస్తామని తెలియజేశారు. రైతులకు ఎంతమందికి అవసరముంటే అంతమందికి రైతులకు కావలసిన యూరియా అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉందని, వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రప్ప, బి ఎస్ నాగరాజు నిరంజన్ పిఎస్ ప్రసాద్ నిద్ర గట్ట సర్పంచ్ లోకేష్ కో కన్వీనర్ చెన్నప్ప,సీఈఓ మంజునాథ్ ఏపీఎంసీ మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా మాజీ పంచాయతీ కన్వీనర్ చెన్న బసప్ప కాచి కుంట మంజునాథ్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు యోగానంద తిమ్మప్ప దేవరాజు రాకేష్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పశువుల్ని రోడ్డుపై వదిలేసిన యజమానులకు హెచ్చరిక ఎస్సై రమేష్ బాబు

సోమందేపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


రోడ్లపై అడ్డంగా తిరుగుతున్న పశువుల దృశ్యం

మండల కేంద్రంలోని కొంతమంది పశువుల యజమానులు రోడ్లపైకి, సంత మార్కెట్లలో, వివిధ పట్టణ పురవీధులలో వదిలేయడంతో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరగడానికి ముఖ్య కారణం అవుతున్నారు. ఇలా చేయడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈరోజు నుంచి ఇలా రోడ్లు పైన వదిలిన పశువులన్నిటిని కూడా గోశాల తరలించడం జరుగుతుందని ఒక ప్రకటనలో ఎస్సై రమేష్ బాబు తెలియజేస్తున్నాం. అన్నారు దీనికి సంబంధించి కొంతమంది ప్రజల సహకారం కూడా కోరాము వారు కూడా అనుకూలంగా స్పందించారు, ఇకపై ఎవరైనా పశువుల రోడ్ల పైన వదిలేస్తే వాటిని వెంటనే గోశాలకు తరలించడం జరుగుతుంది. ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరించే వాళ్ళ మీద కేసు కూడా నమోదు చేయడం జరుగుతుంది గత కొద్ది కాలం నుండి అనేక సందర్భాలలో పత్రిక ప్రకటన ద్వారా ప్రత్యక్షంగా తదితర వివిధ రకాలుగా వారికి తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని అందువలన చాలామంది ప్రమాదాలతో ప్రాణాలను కూడా పోగొట్టుకొని సందర్భాలు ఎదురు కావడం జరగకముందే ఈ చర్యను తీసుకోవడం జరుగుతుందని కూడా తెలియజేశారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు చేయూత

అమరాపురం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


చెక్కు అందజేస్తున్న దృశ్యం

మండలంలోని ఆలదపల్లి పంచాయతీ కనకనపల్లి, హేమావతి పంచాయతీ కెంకెర, తమ్మడేవల్లి పంచాయతీ గౌడనకుంట తదితర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శనివారం పంపిణీ చేశారు. రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, అమరాపురం జడ్పిటిసి పిఆర్ నరసింహమూర్తి, మండల క్లస్టర్ కోకన్వీనర్ మంజు తారక్ తదితరుల సమక్షంలో చెక్కులను పంపిణీచేసి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రాష్ట్రంలో నిరుపేదలకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు అందులో భాగంగానే అనారోగ్యం పాలై వివిధ ఆస్పత్రిలో చికిత్స పొంది బిల్లులు అందజేసిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా సహాయపడుతున్నట్లు వారు పేర్కొన్నారు.

## గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి


మృతి చెందిన చేనేత కార్మికుడు

చిలమత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని తుంమ్మలకుంట సమీపంలో చేనేత కార్మికుడు గుండెపోటుతో మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ మునీర్‌అహ్మద్ తెలిపిన వివరాల మేరకు స్థానికులు సుధాకర్‌రెడ్డి, సుజాత దంపతులు ఓ స్వచ్ఛంద సంస్థలో చేనేత మగ్గం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజు మాదిరిగానే పనికి వెళ్లిన సుధాకర్‌రెడ్డి తిరిగి వస్తూ మధ్యలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. రాత్రంతా ఇంటికి రాకపోవడంతో కుటుంబం ఎదురుచూసింది. ఉదయం సుజాత మగ్గానికి వెళుతూ భర్త మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్వస్థనారి స్వశక్త్ పరివార్ కార్యక్రమంలో డాక్టర్

అగళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శివానంద

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థనారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇరిగేపల్లి గ్రామంలో ప్రత్యేకంగా వైద్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద మాట్లాడుతూ.. స్త్రీల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తోందని తెలిపారు. మధుమేహం, నోటి కేన్సర్, రొమ్ముక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌లపై అవగాహన కల్పించారు.ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుళ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్రలో భాగంగా మొక్కలు నాటిన విద్యార్థులు

### -స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై అధికారుల ర్యాలీ


స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అగళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా విద్యార్థులతో కలిసి మండల స్థాయి అధికారులు ర్యాలీ నిర్వహించడంతోపాటు మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అగళి, ఇరిగేపల్లి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మానవహారంగా ఏర్పడి స్వచ్ఛంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో థీమ్‌గ్రీన్‌ఏపిలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, ఎంపిడిఓ రాఘవేంద్ర ప్రసాద్, తహశీల్దారు సుబ్బారావు, ఈఓఆర్డి పద్మ, ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ఎన్ఆర్ఇజిఎస్ ఏపిఓ మంజునాథ్, పంచాయితీ కార్యదర్శి రంగనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ వెంకటేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు

మడకశిర సెప్టంబర్ 20 ప్రభాతవార్త;


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని బుళ్లసముద్రం పాఠశాలలో హరేస ముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో బుళ్లసముద్రం సముదాయం పరిధిలోని ఉపాధ్యాయులందరు కలసి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. బుళ్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.విశ్వనాథ్, గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు సి.నరసింహమూర్తి, బుళ్లసముద్రం ఆంగ్ల భాషా ఉపాధ్యాయుడు పి.వెంకటేష్‌ప్రసాద్, ఛత్రం మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కెఎస్.రమేష్ లకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.

## శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయండి

సోమందేపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


పోస్టర్లను విడుదల చేస్తున్న కురుబ సంఘం నాయకులు

అక్టోబర్ 5 న తిరుపతి లోని ఆర్టీసీ బస్టాండ్ కూడలి పూర్ణకుంభ సర్కిల్లో భక్త కనకదాస విగ్రహ ఆవిష్కరణ అంగ రంగ వైభవంగా జరుగుతుందని కార్యక్రమంను విజయవంతం చేయాలని పెనుకొండ లోని అన్న క్యాంటీన్ నందు సమావేశం నిర్వహించిన తిరుపతి శ్రీ భక్త కనక దాసు కమిటీ సభ్యులు ఎం వెంకటప్ప, యు వెంకటరమణ ,రెడ్డప్ప, రవీంద్ర ,పరంధామ, తదితరులు. ఈ సందర్భంగా పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తన తండ్రి మాజీ మంత్రి మాజీ పార్లమెంట్ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి, జ్ఞాపకార్థం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని .కావున అనంతపురం ఉమ్మడి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కురుబ కులస్తులు తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి రామకృష్ణ, మాజీ మండల కన్వీనర్ సిద్ద లింగప్ప ,రామాంజనేయులు, మాజీ సర్పంచ్ అశ్వర్ధ నారాయణ , సోమందేపల్లి కురవ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నారాయణ,సెక్రటరీ రిపోర్టర్ శివ, చిన్నపోతన్న,శివ కుమార్ ,ముత్యాలు విజయ కుమార్, రవికుమార్,నంజుండా, తదితరులు ఉన్నారు.

## పాలసముద్రం తెలుగు తమ్ముళ్లుచే... అవార్డు గ్రహీత అశోక్‌కు సన్మానం

గోరంట్ల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న దృశ్యం

పాలసముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌కు ఇటీవల ప్రభుత్వం ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయడంతో సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతుల మీద అవార్డు అందుకున్నారు. దీంతో శనివారం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామాంజులు అధ్యక్షతన క్లస్టర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. క్లస్టర్ మీటింగ్‌లో ఉత్తమ ఉపాధ్యాయులు అశోక్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ క్లస్టర్‌లోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, పాలసముద్రం సహకార బ్యాంకు అధ్యక్షులు చంద్ర, మనోహర్, జయచంద్రరెడ్డి, మూర్తి, గంగాధర్, హరీష్‌రెడ్డి, ఇర్షాద్, సుధాకర్, మల్లి, జగదీష్ పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

### -భక్తులతో కిటకిటలాడిన ఆలయం, పెరిగిన పర్యాటకుల రద్దీ

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ చతుర్దశి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్. తిరుమలరెడ్డి పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. క్షేత్రం నుండి నీరు పారుతుండటంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్ణాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని నీటి జలపాతాల అందాలను తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఉద్భవలక్ష్మి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

### -ప్రతిరోజూ ఒక్కో రూపంలో దర్శనమివ్వనున్న అమ్మవారు

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం ఈనెల 22వ తేదీ సోమవారం నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి, అర్చకులు శనివారం తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ప్రతిరోజూ ఒక్కో రూపంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. 22న సోమవారం ఆదిలక్ష్మిగా, 23న మంగళవారం గజలక్ష్మిగా, 24న బుధవారం ధాన్యలక్ష్మిగా, 25న గురువారం సౌభాగ్యలక్ష్మిగా, 26న శుక్రవారం ధనలక్ష్మిగా, 27న శనివారం సంతానలక్ష్మిగా, 28న ఆదివారం మహాలక్ష్మిగా, 29న సోమవారం విద్యాలక్ష్మిగా, 30న మంగళవారం ధైర్యలక్ష్మిగా, అక్టోబర్ 1న బుధవారం వీరలక్ష్మిగా, 2న గురువారం విజయలక్ష్మిగా దర్శనమిస్తారని వివరించారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి దివ్యమంగళ రూపాలను దర్శించుకోవాలని కోరారు.

## భూములు కోల్పోయే రైతులకు సోలార్ కంపెనీ నుండి ప్రభుత్వం చట్టబద్ధమైన రక్షణ కల్పించాలి.

### సోలార్ కోసం రైతుల భూములకు కౌలు రేటు పెంచాలి.

### సోలార్ కంపెనీల మాయలో పడకండి

### భూములపై హక్కులు కోల్పోకండి.

### ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు హరి.

రొద్దం. సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.


కరపత్రలను పంపిణీ చేస్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు. హరి

సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం రొద్దం మండలంలో చిన్న గువ్వల పల్లి, పెద్ద గువ్వల పల్లి, గోని మేకల పల్లి, రెడ్డిపల్లి, ఎనుముల తిప్పేపల్లి, దొడగట్ట, చిన్నమంతూరు, లక్సానిపల్లి, తిమ్మాపురం, చెరుకూరు తదితర గ్రామాలలో వేలాది ఎకరాల భూమిని, రైతులకు మాయమాటలు చెప్పి, భయభ్రాంతులకు గురిచేసి, ఏజెంట్ల ద్వారా సేకరించి తరతరాలుగా వంశపారపర్యంగా వస్తున్న భూములపై జీవనాధారం సాగిస్తూ పిల్లలను ఉన్నత విద్య చదివించుకుంటూ ఆ భూములను పశువులకు మేతకు ఉపయోగించుకుంటూ ఆ భూములను నమ్ముకున్న చిన్నకారు రైతుల భూములను బలవంతముగా సేకరించి భూములు పోయిన తర్వాత ఎటువంటి ఉపాధి ఉండకపోగా ఉద్యోగాలు రావు పల్లెల్లో రైతుల ఉండే పరిస్థితి లేక వలసలే శరణమని ఎకరాకు ఒక సంవత్సరానికి 30 వేల రూపాయలు కవులు ఇచ్చి సంవత్సరానికి 80 లక్షల రూపాయలు లాభం పొందే ఆలోచనలో ఉన్నారని రైతుల భూమియే సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రధాన వనరు మన భూమి లేకుంటే ఉత్పత్తి చేయలేరని లక్షలాది రూపాయలు లాభాలు గడించలేరు సోలార్ కోసం రైతులు భూములను ఇవ్వదలుచుకుంటే కౌలు రేటు పెంచాలని కంపెనీలో లాభాలలో వాటా ఇచ్చి గ్రామ అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని రైతుకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని ప్రతి రెండు సంవత్సరాలకు 20 కవులు పెంచాలి అగ్రిమెంట్ కాల పరిమితి 10 సంవత్సరాలు మించకుండా డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలను మాత్రమే తీసుకోవాలని ఎకరాకు సంవత్సరానికి 50 వేల రూపాయలు తగ్గకుండా భూమి కొనుగోలు విధానంలో 2013 భూమి సేకరణ చట్టం అమలు చేయాలని భూములు కోల్పోయే రైతులకు సోలార్ కంపెనీ నుండి ప్రభుత్వం చట్టబద్ధమైన రక్షణ కల్పించాలన్నారు విజయవాడలో జరుగు మహాధర్నాకు అధిక సంఖ్యలో రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని ధర్నా ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునివ్వడం జరిగింది

## అదృశ్యమైన తల్లీబిడ్డల ఆచూకీ లభ్యం

గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



హైదరాబాదులో తల్లీపిల్లలను అదుపులోకి తీసుకున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని గాంధీ నగర్ లో నివాసముంటున్న మాధవి ఆమె ఇద్దరు సంతానం అదృశ్యం అయిన కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించి వారి ఆచూకీని కనుగొని అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీ నగర్ లో నివాసం వుంటున్న శ్రీనివాసులుకు భార్య మాధవి, కుమారుడు సిద్ధార్థ, కుమార్తె భానుశ్రీలు ఉన్నారు. అయితే తన భర్త శ్రీనివాసులు ఎలాంటి పనికి పోకుండా ఉండడంతో భార్య అతనితో విభేదించి తమ పుట్టింటికి వెళ్ళిపోయింది. తదుపరి అత్తింటి వారు సర్ది చెప్పి కాపురానికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జూలై 18 నుండి తల్లితో పాటు ఇద్దరు బిడ్డలు అదృశ్యమయ్యారు. దీంతో మాధవి తల్లి సుంకరత్నం, తండ్రి వెంకటరాముడులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు, భాస్కర్‌నాయుడులు ప్రత్యేకంగా తమదైన శైలిలో దర్యాప్తు చేశారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వారి ఆచూకీని కనిపెట్టారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో యూసఫ్ గూడాలో వారిని అదుపులోకి తీసుకొని అక్కడి పోలీస్‌స్టేషన్‌లో వాంగ్మూలం నమోదు చేయించి గుత్తికి శనివారం తీసుకువచ్చారు. తదుపరి తల్లి మాధవి, కుమారుడు సిద్ధార్థ, కుమార్తె భానుశ్రీలను మాధవి తల్లిదండ్రులకు అప్పగించారు.. వారి భవిష్యత్తును కాపాడిన పోలీసుల శ్రమను పలువురు అభినందిస్తున్నారు.

# సృష్టిలో ప్రకృతి చాలా గొప్పది-ఎమ్మెల్యే రాజు


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే రాజు.

మడకశిర టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.

మడకశిర రోళ్ల మండలంలో శనివారం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు పాల్గొన్నారు. పరిసరాలను చీపురుతో శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజులతో పాటు కార్యక్రమంలో పాల్గొన్నరు. పారిశుధ్యం, పర్యావరణం పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: ప్రతి ఒక్కరు ఒక మొక్కను బాధ్యతగా నాటాలని, దానిని పెంచాలని సూచించారు. పర్యావరణాన్ని నేడు మనం రక్షిస్తే పర్యావరణం మనల్ని రక్షిస్తుందని తెలిపారు. ప్రకృతికి మనం ఏం ఇస్తే అది తిరిగి ఇస్తుందని పేర్కొన్నారు. ఈ సృష్టిలో ప్రకృతి చాలా గొప్ప ఆస్తి అని దాన్ని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా కాపాడాలని, భావితరాలకు దీన్ని సురక్షితంగా అందించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగిల్ విండో చైర్మన్ దాసిరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంతిల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు, స్థలం అందించాలి-ఎమ్మెల్యే రాజు

### శ్మశానవాటికల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

### తాగునీటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపట్టాలి..


అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు.

మడకశిర టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.

మడకశిర నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని పేద ప్రజలు ఉండకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు, ఇంటి స్థలం ఇవ్వాలని, దీనికి అవసరమైన చర్యలు చేపట్టాలని మడకశిర మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వోలు, ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులతో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ముఖ్య అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:పేదప్రజలు ఎవరూ సొంతిల్లు లేకుండా ఉండకూడదు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అనే సంకేతం ప్రజలకు స్పష్టంగా తెలియాలి. దీనికోసం అధికారులు కూడా ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో చిత్తశుద్ధితో అందించాలి. సొంత స్థలం లేనివారికి స్థలాలు ఇవ్వాలి, ఇల్లు లేని వారికి ప్రభుత్వ ఇళ్ల మంజూరు చేయాలి. అదేవిధంగా నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు శ్మశానవాటికల సమస్యలు ఉండకూడదు. శ్మశాన వాటిక లేని గ్రామాలు ఉండకూడదు. దీనికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు స్థలాలు కేటాయించాలి. ప్రభుత్వ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణమే ఇళ్లు మంజూరు చేయడంతో పాటు బిల్లుల విషయంలో కూడా పనులు వేగవంతం చేయాలి. నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకూడదు. దీనికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలి. సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య పనులను చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# నేటి నుండి 16వ మహేశ్వరి దేవి ఉత్సవాలు



అమరాపురం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో వెలిసిన మహేశ్వరి దేవి 16వ నవరాత్రి ఉత్సవాల వేడుకలు ఆదివారం నుండి ప్రారంభమై అక్టోబర్ 2వతేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అర్చకులు సిద్ధప్ప, హనుమంతరాయప్ప, ఆలయ కమిటీ సభ్యులు జేఈ యంజారప్ప, జె. మంజునాథ్, ఎస్ దొడ్డప్ప, జి వీరక్యాతరాయ, కరెడెప్ప గారి శివన్న, గొల్లర కె రంగప్ప, హెచ్ డి ఈరలింగప్ప, హెచ్ నాగప్ప తెలిపారు. నేడు ఆదివారం అగ్నిగుండం మరియు అమ్మవారికి విశేష పూజలు అన్నదాన కార్యక్రమాన్ని ప్రతినిత్యం నిర్వహించడంతోపాటు భజన తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మద్దనకుంట గ్రామ ప్రజలు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని వైభవంగా ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు

# ఉపాధి హామీ పథకం ద్వారా చెట్లు నాటే కార్యక్రమం


మొక్కలు నాటుతున్న దృశ్యం

అమరాపురం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నాగావనహల్లి గ్రామంలో ఈరలింగప్ప పొలం సర్వేనెంబర్ 512బి లోని 2.5ఎకరాల్లో ఉన్న దానిమ్మ తోట చుట్టూ కందకాల తవ్వినారు. దీనికి ఇరువైపుల మొక్కలు పెంచడానికి మహాగని మొక్కలు, ఎర్రచందన మొక్కలు, నేరేడు మొక్కలను అమరాపురం ఎంపీడీవో రామారావు సమక్షంలో మొక్కలు నాటడం జరిగింది ఎంపీడీవో మాట్లాడుతూ డ్రైలాండ్ ఆర్టికల్చర్ కింద నేరేడు దానిమ్మ మామిడి మొక్కలను పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లునీటి వసతి కలిగిన రైతులకు అరా ఎకరానికి ప్రధానమంత్రి నరేగా పథకం కింద గులాబీ మొక్కలు నాటుకోవచ్చని ఆయన తెలిపారు తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విరివిగా మొక్కలు నాటడం వల్ల వర్షాలు బాగా పడతాయని అలాగే రైతులు ఆర్థికంగా లబ్ధి చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమం యందు గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ శివన్న , టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ జయన్న ఏఎస్ సిద్దేశ్వర, టెక్నికల్ అసిస్టెంట్ ఈరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ రెడ్డి, ఉపాధి హామీ మేట్ వీరలింగప్ప మరియు కూలీలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు


సొంత డబ్బులతో సిద్ధమ్మ అనే పేద కుటుంబానికి పశువును కొనుగోలు చేసి ఇచ్చిన ఎమ్మెల్యే రాజు.

మడకశిర టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.

మడకశిర పట్టణానికి చెందిన సిద్దమ్మకు భర్త లేదు. ఒక చిన్న కుమారుడు. ఆవును పెంచుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటోంది సిద్దమ్మ. ఇటీవల సిద్దమ్మ పెంచుకుంటున్న ఆవును పాము కాటువేయడంతో ఆవు మృతి చెందడంతో తమ కుటుంబ పరిస్థితి ఏంటో తెలియక దిక్కుతోచని స్థితిలో మానసిక వేదనకు గురైంది. కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో తెలియని స్థితిలో బాధపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు స్థానిక నాయకులు తెలియజేశారు. ఎమ్మెల్యే తమ సొంత డబ్బులతో ఒక ఆవును కొనుగోలు చేసి, సిద్దమ్మను తన కుమారుడిని క్యాంపు కార్యాలయానికి పిలిపించి ఆవును అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలబడినందుకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు కు నిరుపేద మహిళా రైతు సిద్దమ్మ, తన కుమారుడుతో శాలువా కప్పి, పూలదండ వేసి కృతజ్ఞతలు తెలియజేశారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను ఆదుకున్నందుకు ఎమ్మెల్యేకు సిద్దమ్మ ధన్యవాదాలు తెలియజేసింది. సిద్దమ్మ కుటుంబానికి అండగా నిలబడిన ఎమ్మెల్యేపై స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ప్రశంసించారు.

# రూపరాజా పీసీఎంఆర్ లో ఘనంగా దసరా ఉత్సవాలు


రూపపారాజా పీసీఎంఆర్ లో అమ్మవార్లు, శ్రీరాముడు, సీత, రావణాసరుడు వేషధారణలో విద్యార్థులు.

ధర్మవరం, సెప్టెంబరు 20(ప్రభాతవార్త)

మండల పరిధిలోని నాగలూరు వద్దగల రూపరాజా పీసీఎంఆర్ పాఠశాలలో దసరా ఉత్సవాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దుర్గాదేవి, మహిషాసురుడు, శ్రీరామ డు, సీత, రావణాసురుడు వేషదారణలో పలువురిని ఆకర్షింపచేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనం తరం పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ.. దసరా ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. ఈ పండుగ జరుపుకోవడానికి ఎన్నో పురాణగాథలు, చరిత్రలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూపరాజాకృష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహన్రెడ్డి, ప్రిన్సిపల్ నరేశ్ కుమారెడ్డి, పాధ్యాయబృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వం వీఆర్ఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి...!


ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వీఆర్ఎలకు మద్దతు ప్రకటించిస్తున్న సీపీఐ, కాంగ్రెస్ నాయకులు

ధర్మవరం,సెప్టెంబరు 20(ప్రభాతవార్త)

ప్రభుత్వం వీఆర్ఏ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగుమధు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తుంపర్తిపరమేశ్లలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట వీఆర్ ఏలు మూడవ రోజు ధర్నా చేపట్టారు. వీఆర్ఎలకు సీపీఐ, కాంగ్రెస్, ఏపీచేనేత కార్మికసంఘం నాయకులు మద్దతు ప్రకటిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వీఆర్ఎలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్చేశారు. లేనిపక్షంలో ఈనెల 22న వీఆర్ఎలు జిల్లా కలెక్టరేట్ను ముట్టడిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయకార్యదర్శి శ్రీనివాసులు, ఏపీ చేనేత కార్మికసంఘం జిల్లాకార్యదర్శి బుడగ వెంకటనారాయణ, సీపీఐ పట్టణ సహాయకార్యదర్శి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి సకలరాజా మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు గోవిందరాజులు, ఆదినారాయణ, పెద్దన్న, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర్ల సంక్షేమానికి కృషి

గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతున్న దృశ్యం

ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వడ్డెర్ల సంక్షేమానికి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ బత్తుల మారుతిప్రసాద్ పేర్కొన్నారు. వారి నియామకానికి సంబంధించి శనివారం సంఘం జాతీయ కార్యదర్శి లీలాభాను ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యవంశ వడియరాజుల సంఘం అధ్యక్షుడు చిరంజీవి, హనుమంతు, సర్పంచు చంద్ర, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రను బాధ్యతగా స్వీకరించాలి

### -టిడిపి మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్లు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్రను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే సోదరుడు, టిడిపి మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని కూరగాయల మార్కెట్లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కోసం కృషి చేస్తున్నారన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. దుకాణదారులు చెత్త, వ్యర్థాలను ఒకచోట నిల్వ వుంచుకుని మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన చెత్తకుండీలలో వేయాలని సూచించారు. అధికారులు ప్రధాన రోడ్లలోనే కాకుండా, వీధులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎన్ భవాని, కమీషనర్ నయీమ్అహ్మద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, కౌన్సిలర్ పవన్కుమార్గౌడ్, నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్యాదవ్, గుజరి మహమ్మద్ఖాజా, ఫజులు, ఆటో ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'

### - జూనియర్ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు



స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం అవగాహన ర్యాలీ

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీలో డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్బాబు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక పంచాయతీ


జూనియర్ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

కార్యాలయం నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీ ప్రధాన రోడ్డు గుండా కవితా హోటల్ కూడలి వరకు కొనసాగగా అక్కడ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారులకు మొక్కలు పంపిణీ చేసి స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతని అప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఈశ్వరప్ప, ఏపీవో సుజాత, స్వచ్ఛభారత్ ఎంసీవో జయప్రకాష్గౌడ్, పంచాయతీ సిబ్బంది అబ్దుల్, నరసింహులు, వార్డు సభ్యులు ఎం.రామాంజినేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పి.రాజేష్, మోపిడి గోవిందు, బి.సి.మారెన్న, యేళ్ళ తిమ్మప్ప, సి.నాగేశ్వరరావు, బి.సుంకన్న, ఎం.వరప్రసాద్, కుమారస్వామి, రామకృష్ణ, ప్యారం భరత్, యూనస్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గవిమఠం పీఠాధిపతి చెన్నబసవరాజేంద్రస్వామి జన్మదిన వేడుకలు

### -గవి సిద్దేశ్వరస్వామి, కరిబసవరాజేంద్రస్వామిలకు రుద్రాభిషేకాలు, పూజలు


మఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామికు పాదపూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి 98వ జన్మదిన వేడుకలు శనివారం టుంకూరు శాఖా మఠంలో వైభవంగా జరిగాయి. గవిమఠం దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ కె.రాణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, ఆదోని చౌకీ మఠం కళ్యాణిస్వామి, మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, సిబ్బంది, వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామికు పాదపూజ నిర్వహించి షాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠం అర్చకులు విరుపాక్షి స్వామి, సిబ్బంది నారాయణస్వామి, గోపి, రఘు, వెంకటేష్, వీరశైవ సమాజం నాయకులు నిరంజన్గౌడ్, దేశాయి చంద్రనాథ్, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బి.వి.చంద్ర

### -రూ.50 వేలు ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం

### -మానవత్వం చూపిన మరికొంతమంది


బివి చంద్ర తరుపున ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తల్లి మరణంతో అనాధలైన ఇద్దరి చిన్నారుల బాధను సామాజిక మాధ్యమాల్లో చూసి, వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని చదివి తెలుసుకున్న కొంత మంది మానవతావాదులు తమదైన శైలిలో ఫోన్ పే మరియు నగదుగా ఆర్థిక సాయం చేసి మానవత్వం బతికేవుందని చాటుకున్నారు. రాష్ట్ర వడ్డెర సమితి అధ్యక్షుడు వెంకట్కు స్వయాన తమ్ముడు అనంతపురం లోని గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ బి.చంద్ర 50 వేలు చిన్నారుల సంరక్షణ నిమిత్తం ఫోన్ పే చేసి ఆర్థిక సాయం చేశారు. అనంతరం స్థానికి టిడిపి నాయకుడు గౌరీశంకర్ 5 వేలు, ఫోన్ ద్వారా వచ్చిన 20వేలను వడ్డెర సమితి రాష్ట్ర నాయకులు వెంకటేశ్ అందించారు. బిసి కాలనీకి చెందిన పద్మావతి 5 వేలు, చిన్నారులు ప్రస్తుతం నివాసం ఉన్న బస్తీ వాసులు 25 వేలు ఇలా మరి కొంత మందికి వారి వారి స్థాయిలలో ఫోన్ పే మరియు నగదుగా అందించి చిన్నారులు అనాధలు కాదు వారికి సమాజంలో మేమున్నాం అంటూ ఆర్థిక సాయంతో భరోసా కల్పించి సేవా భావానికి ఆదర్శం చూపారు. పాడె మోసేందుకు సంఖ్య బలం తక్కువగా ఉండటంతో బస్తీ వాసుడైన సతీష్ చొరవతో కొంత మంది యువకులు కలిసి కార్యక్రమాన్ని ముందుకు సాగించారు. అంతిమ కార్యక్రమానికి ఆ నలుగురు సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా ప్రస్థానం వాహనాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా గుంత కొట్టి, కార్యక్రమం పూర్తయ్యే వరకు చర్యలు తీసుకొని తమ వంతుగా సేవ చేశారు.

# రాకెట్ల పీహెచ్సీలో 'స్వచ్ఛ ఆంధ్ర-ఆరోగ్యాంధ్ర' కార్యక్రమం

### -ప్రతిజ్ఞ చేయించిన వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్నాయక్


రాకెట్ల పీహెచ్సీలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర-ఆరోగ్యాంధ్ర కార్యక్రమం

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్సీలో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-ఆరోగ్యాంధ్ర' కార్యక్రమం జరిగింది. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాకెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల స్కౌట్ విద్యార్థులు పీఈటీ ఆనంద్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయగా ఆరోగ్య సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో నాగరంగయ్య, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్వైజర్ శేఖర్, గౌస్పీరా, చాంద్బాషా తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

### - స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ


మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి అవి పెరిగి పెద్దవయ్యేలా సంరక్షించాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహించి కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత చాలా ముఖ్యమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు దరి చేరవన్నారు. మొక్కలను నాటడం ద్వారా అవి పెరిగి పెద్దవై పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని, ఆహారం, కలప, ఔషదాలవంటి అనేక వనరులను అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి.వెంకటరాముడు, ఎం.పరమేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయండి

### - ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు హరిప్రసాద్ యాదవ్ - ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ, రికార్డుల పరిశీలన


అంగన్వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ సభ్యులు హరిప్రసాద్ యాదవ్ సూచించారు. శనివారం ఆయన విడపనకల్లు మండలంలోని విడపనకల్లు, డోనేకల్లు, గడేకల్లు ఎస్సీ కాలనీలోగల పలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు, బరువులను పోషణ్ ట్రాకర్ యాప్తోపాటు రిజిస్టర్లో తప్పక నమోదు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు గౌసియా, సనీత, హేమలతకు సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించి ప్రీ స్కూల్ హాజరుశాతం పెరిగేలా చూడాలన్నారు. అనంతరం విడపనకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి హెచ్ఎం సురేష్బాబుతో పలు విషయాలపై ఆరా తీసి పీహెచ్సీను తనిఖీ చేశారు.


జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సురేష్బాబుతో మాట్లాడుతున్న హరిప్రసాద్ యాదవ్

# ఎస్కెడి, ఎస్పివిఎం కాలేజీల్లో... స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

### -ప్రిన్సిపాల్ భక్తవత్సలం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

గోరంట్ల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

స్థానిక శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల, ఎస్పివిఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపాళ్లు విజయలక్ష్మి, భక్తవత్సలం అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓలు ఆజాద్, బాలమోహన్ల పర్యవేక్షణలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించి కళాశాల ఆవరణం శుభ్రపరిచారు. కళాశాలల ప్రిన్సిపాళ్లు ప్రసంగిస్తూ ప్రతి గ్రామంలోను వీధుల్లో చెత్త వేయకుండా ఒకచోట డంపింగ్ చేయాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అదే విధంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగతశుభ్రతపై తగు జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్గా వచ్చే వ్యాధులు దరికి చేరవని తెలియచేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎన్ఎస్ఎస్ పిఓలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థుల చేత స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరవింద్, ధనమ్మ, లక్ష్మీ సుహాసిని, శ్వేతా, నూరిన్, పాల్గొన్నారు.

